క్లుప్తంగా

వేడుకగా బుగ్గోత్సవం ప్రారంభం



బుగ్గోత్సవంలో స్నపన తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు తలపెట్టిన బుగ్గోత్సవం శనివారం అత్యంత వేడుకగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి దర్శనం కల్పించారు. అనంతరం శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలోని బుగ్గ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామిని వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు ఉభయ నాంచారులతో కలిసి శ్రీవారి ఊంజల్‌సేవ చేపట్టారు. అనంతరం బుగ్గ వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 6 గంటలకు శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

తిరుపతి కల్చరల్: యశోదనగర్‌లోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో ఎస్‌వీఐసీసీఏఆర్ హాస్పిటల్ డాక్టర్ మస్తాన్ బాషా ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్తాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్యాన్సర్లను గురించి, వాటి నివారణ పద్ధతులను తెలియజేశారు. ఆహార అలవాట్లను మార్చుకోవాలని, విద్యార్థులు ప్రధానంగా జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలని సూచించారు. పోషక ఆహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం అలవర్చుకోవాలని తెలియజేశారు. చివరిగా విద్యార్థుల సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ చైర్ పర్సన్ ఎం.రమాదేవి, ప్రిన్సిపల్ వై.పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత అధ్యాపకుడికి సన్మానం

పాకాల: ఎస్‌పీఎస్ పాఠశాలలో విశ్రాంత అధ్యాపకుడు వెంకటరత్నంకు హెచ్‌ఎం మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం హెచ్‌ఎం మాట్లాడుతూ విశ్రాంత అధ్యాపకుడు వెంకటరత్నం విశ్రాంతి తీసుకుంటూ ఇంటికి పరిమితం కాకుండా పాఠశాలకు వచ్చి 4, 5 తరగతులకు పాఠాలు చెప్పడం గొప్ప విషయమని కొనియాడారు.

● ఎంత అందంగా ఉన్నానో...



అద్దం ముందు ఓ వానరం తనను తాను చూసుకుంటూ అబ్బురపడింది. తన అందచందాలను అద్దంలో చూస్తూ మురిసిపోయింది. రేణిగుంట వద్ద ఓ ఇంటి ముందు ఈ సంఘటన చోటుచేసుకుంది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

నిన్ను నమ్మం బాబూ!



వైఎస్సార్ సీపీలో చేరిన యువతతో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: గతంలో అనేక సార్లు అబద్ధాలు, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన చంద్రబాబు కుటిల రాజకీయాలకు ఈ ఎన్నికల్లో స్వస్తి పలుకుదామని టీడీపీ నాయకులు అన్నారు. తిరుపతి పద్మావతీపురంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ నయనారు మధుబాల ఆధ్వర్యంలో 36వ డివిజన్‌కు చెందిన చెంగ్రాయులు, ఆకుల వెంకటరమణ , దాస్, బాలాజీసేటుతోపాటు మరో 50 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ యువ నాయకుడు కోదండ ఆధ్వర్యంలో జనసేన నుంచి భారీగా యువత వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీ సురేష్‌రాయల్, బండ్ల చంద్రశేఖర్ రాయల్, లీలావతి, ప్రశాంతి, మునీష్ కుమార్, రోహిత్, శేఖర్, రాజేష్, హరీష్, కళ్యాణి, సోము, విష్ణు, మహేష్, మోహన్ పాల్గొన్నారు.

అభినయ్ గెలుపే లక్ష్యం



తిరుపతి 38వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్లు ఎస్‌కే ఇమామ్‌సాహెబ్, నరేంద్ర

తిరుపతి మంగళం: తిరుపతి అభివృద్ధి ప్రధాత భూమన అభినయ్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా తిరుపతి నగరంలోని పార్టీ శ్రేణులతోపాటు నగర ప్రజలు సైతం స్వచ్ఛందంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి నగరంలోని ఆయా వార్డులలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ అభినయ్‌ని గెలిపించండి.. మరింత అభివృద్ధిని చూడండి అంటూ ప్రచారం చేస్తున్నారు. తిరుపతి 12వ డివిజన్ ఎస్టీవీనగర్‌లో కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే బాబు, 31వ డివిజన్ బొమ్మగుంటలో బొమ్మగుంట రవి, దుద్దేల బాబు, 38వ డివిజన్ సింగాలగుంటలో కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే ఇమామ్‌సాహెబ్, కార్పొరేటర్ నరేంద్ర, 17వ డివిజన్‌లో తాళ్లూరి రత్నకుమారి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.



బొమ్మగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న బొమ్మగుంట రవి, దుద్దేల బాబు



తిరుపతి 17వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ తాళ్లూరి రత్నకుమారి

కూటమికి భంగపాటు తప్పదు



నీలం బాలాజీ

తిరుపతి కల్చరల్: అధికార కాంక్షతో అలవికాని హామీల బూటకపు మాటలతో మరోమారు ప్రజల్ని మోసం చేసే కుట్రకు పాల్పడుతున్న కూటమి నేతలకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదని బలిజ జేఏసీ కన్వీనర్, వైఎస్సార్ సీపీ నేత నీలం బాలాజీ తెలిపారు. గతంలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా తాము ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను బుట్టదాఖలు చేసిన చరిత్ర టీడీపీదేనన్నారు. ఆదరించి అధికారం ఇచ్చిన అశేష ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రకటించిన మేనిఫెస్టోను 98 శాతం అమలు చేసిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. డెప్యూటీ మేయర్‌గా అత్యంత నేర్పరితనంతో తిరుపతి అభివృద్ధికి బాటలు వేసి ప్రజల ఆదరణ అందుకున్న జన నాయకుడు భూమన అభినయ్‌రెడ్డి అని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధిని కళ్లారా చూసిన ప్రజలు రానున్న ఎన్నికల్లో భూమన అభినయ్‌రెడ్డికి వెన్నంటి నిలిచి ఆయనకు విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి నేతల రాజకీయ కుట్రలు, భూమన అభినయ్‌రెడ్డి విజయాన్ని అడ్డుకోలేమని తెలిపారు.

28 నుంచి సమ్మర్ క్యాంప్



సమ్మర్ క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: వేసవి సెలవుల సందర్భంగా ఈ నెల 28 నుంచి వేమన విజ్ఞాన కేంద్రంలో పిల్లలకు ఆట పాట, మాటతో చేపట్టే సమ్మర్ క్యాంపును పిల్లలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సమ్మర్ క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 28 నుంచి జూన్ 2వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి 12 గంటల వరకు క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన శిక్షకులతో పిల్లలకు చక్కటి శిక్షణ ఉంటుందన్నారు. ఈ సమ్మర్‌క్యాంపులో 3వ తరగతి నుంచి ఆపై చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు రిజిస్ట్రేషన్ కోసం 94412 87530, 73828 81567 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. టెంకాలయ దామోదరం, రాఘవశర్మ, నడ్డి నారాయణ, గురునాథం, రెడ్డెప్ప, మునిలక్ష్మి, బాలాజీ చౌదరి, మోహనరావు, మోహన్‌నాయుడు, ప్రసూన పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



గిఫ్ట్‌బాక్స్ నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తున్న డీఎం కళ, ఏడీఎం నిర్మల

తిరుపతి అర్బన్: తిరుపతి–పాపానాయుడుపేట పల్లె వెలుగు సర్వీసుల్లో ప్రయాణం చేస్తున్న ఆర్టీసీ ప్రయాణికులను ప్రోత్సహించే నేపథ్యంలో మంగళం డిపోకు చెందిన అధికారులు ప్రయాణికులకు బహుమతులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళం డిపోకు చెందిన పల్లె వెలుగు సర్వీసుల్లో తిరుపతి నుంచి పాపానాయుడుపేటకు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ప్రయాణం తర్వాత ఆర్టీసీ ఏర్పాటు చేసి ప్రత్యేక బాక్సుల్లో టిక్కెట్ వేయాల్సి ఉంటుంది. ఆ టిక్కెట్లు వెనుక ప్రయాణికుడి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలి. ఈ క్రమంలో నెలకు ఒక్కసారి గిఫ్ట్‌బాక్స్ నుంచి మూడు టిక్కెట్లు తీస్తారు. ఆ ముగ్గురికి బహుమతులు అందిస్తారు. శనివారం గిఫ్ట్‌బాక్స్ నుంచి మూడు టిక్కెట్లు డ్రా ద్వారా తీశారు. ఎం. సుధాకరణ్, ఎస్. ఉమాపతి, ఎం.జ్యోతి అనే ముగ్గురిని బహుమతులకు ఎంపిక చేసినట్లు డీఎం డి.కళ, అసిస్టెంట్ డీఎం నిర్మల శనివారం తెలియజేశారు.

మహిళా వర్సిటీకి రూ.40.22 లక్షలు మంజూరు



గ్రాంట్ పత్రాలను అందజేస్తున్న వీసీ డి.భారతి, రిజిస్ట్రార్ రజనీ

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీకి జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ డీఆర్‌డీఓ నుంచి రూ.40.22 లక్షల పరిశోధనా గ్రాంట్ నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా వీసీ డి.భారతి మాట్లాడుతూ ఆహార సంరక్షణను ప్రోత్సహించడానికి నోవల్ నేచురల్ యాంటీ మైక్రోబయాల్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ గ్రాంట్‌ను వినియోగించనున్నట్లు తెలిపారు. అనంతరం వీసీ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో గ్రాంట్ పత్రాలను ఆమె, రిజిస్ట్రార్ రజినితో కలసి ప్రాజెక్ట్ అధికారులు ప్రొఫెసర్ పి.ఉమామహేశ్వరి, వి.కళారాణికి అందజేశారు. నిధుల మంజూరు కోసం కృషి చేసిన అధికారులను వీసీ ప్రత్యేకంగా అభినందించారు.

● సీపీఐ ప్రచార ర్యాలీ



సీపీఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళి నామినేషన్ సందర్భంగా శనివారం ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు.

- తిరుపతి కల్చరల్

ఎన్నికల వేళ...



12వ డివిజన్ కెనడీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఆ డివిజన్ వైఎస్సార్ సీపీ నేత, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు



7వ డివిజన్ కొర్లగుంటలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి మద్దతుగా ఆ డివిజన్ అధ్యక్షుడు చిమట రమేష్, స్థానిక నేతల ప్రచారం



37వ డివిజన్ పట్నూలు వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆ డివిజన్ పార్టీ నేత బసవ బాలసుబ్రమణ్యం, పార్టీ నేతలు

ప్రేరణ ఉత్సవ్‌కు జిల్లా విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్: గుజరాత్ రాష్ట్రం వాద్‌నగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు రాష్ట్ర పరిశీలకులు అపర్ణ తెలిపారు. తిరుపతిలోని కేంద్రీయ విద్యాలయ–1లో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ దశల్లో విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించామని, ఇందులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి యువకిరణ్ నాయక్, కేంద్రీయ విద్యాలయం–1 విద్యార్థిని అక్షయ జాతీయ స్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమానికి ఎంపికైనట్లు తెలిపారు. వీరిని డీఈఓ డాక్టర్ వి.శేఖర్ అభినందించారు. తిరుపతి డీవైఈఓ బాలాజీ, అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి.మధు, జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా రేపాకుల సుబ్బమ్మతోట ఉత్సవం



రేపాకుల సుబ్బమ్మ తోటలో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామాలయంలో కొలువైన శ్రీసీతారాములు, లక్ష్మణస్వామి వారికి శనివారం రేపాకుల సుబ్బమ్మ తోట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీకోదండరామస్వామికి రేపాకుల సుబ్బమ్మ అపర భక్తురాలు. ఈమె వందేళ్ల క్రితం స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించేవారు. 1910 నుంచి శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాల్లో కల్పవృక్షవాహనం, సర్వభూపాల వాహన సేవలను ఆమె తన సొంత ఖర్చులతో నిర్వహించే వారు. తన తదనంతరం కూడా ఈ సేవలు కొనసాగాలనే తలంపుతో 1933లో కొంత స్థలాన్ని శ్రీకోదండరామాలయానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిలోనే ప్రస్తుతం ఎస్వీ బాలమందిరం, ఆర్‌ఎస్ గార్డెన్స్ ఉన్నాయి. కోదండరాముని భక్తురాలైన రేపాకుల సుబ్బమ్మ కోరిక మేరకు టీటీడీ ప్రతి ఏటా ఈ ఉత్సవం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 8.45 నుంచి 9.30 గంటల వరకు శ్రీకోదండరామాలయం నుంచి శ్రీసీతారాముల సమేత లక్ష్మణ స్వామివారి ఉత్సవ మూర్తులను పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డులోని రేపాకుల సుబ్బమ్మ తోట(ఆర్‌ఎస్ గార్డెన్స్)కు ఊరేగింపుగా తీసుకొచ్చారు. 10 నుంచి 11 గంటల వరకు అక్కడ స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, ఆస్థానం, నివేదన చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు రాత్రి 7 గంటలకు శ్రీకోదండరామాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విశ్రాంత అధ్యాపకుడికి సన్మానం



విశ్రాంత అధ్యాపకుడిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పాకాల: ఎస్వీఎస్ పాఠశాలలో విశ్రాంత అధ్యాపకుడు వెంకటరత్నంకు హెచ్ఎం మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శనివారం హెచ్ఎం మాట్లాడుతూ విశ్రాంత అధ్యాపకుడు వెంకటరత్నం విశ్రాంతి తీసుకుంటూ ఇంటికి పరిమితం కాకుండా పాఠశాలకు వచ్చి 4, 5 తరగతులకు పాఠాలు చెప్పడం గొప్ప విషయమని కొనియాడారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా వెంకటరత్నంకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, బాలసుబ్రమణ్యం, శ్రీధర్, నజీమ, రాజేష్, రమేష్, సీఆర్పీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

తిరుపతి కల్చరల్: యశోదనగర్‌లోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో ఎస్వీఐసీసీఏఆర్ హాస్పిటల్ డాక్టర్ మస్తాన్ బాషా ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్తాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్యాన్సర్లను గురించి, వాటి నివారణ పద్ధతులను తెలియజేశారు. ఆహార అలవాట్లను మార్చుకోవాలని, విద్యార్థులు ప్రధానంగా జంక్ ఫుడ్‌కి దూరంగా ఉండాలని సూచించారు. పోషక ఆహారం తీసుకోవడంతోపాటు వ్యాయామం అలవర్చుకోవాలని తెలియజేశారు. చివరిగా విద్యార్థుల సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ చైర్ పర్సన్ ఎం.రమాదేవి, ప్రిన్సిపల్ వై.పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రచార ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న సీపీఐ కార్యకర్తలు

తిరుపతి కల్చరల్: సీపీఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళి నామినేషన్ సందర్భంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

● ఎంత అందంగా ఉన్నానో...


అద్దం ముందు ఓ వానరం తనను తాను చూసుకుంటూ అబ్బురపడింది. తన అందచందాలను అద్దంలో చూస్తూ మురిసిపోయింది. రేణిగుంట వద్ద ఓ ఇంటి ముందు ఈ సంఘటన చోటుచేసుకుంది.
- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఫ్యాన్ జోరు.. టీడీపీ బేజారు


తిరుపతి రూరల్ : పేరూరు యువతతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


తిరుపతి రూరల్: మద్దినాయనపల్లి నుంచి వైఎస్‌ఆర్ సీపీలో చేరినవారితో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: జిల్లాలో పలువురు టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. వారికి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలంలో టీడీపీ నుంచి పలువురు వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇందులో పాకాల మండలం, మద్దినాయనపల్లి పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు నాగయ్య, గోపి, నాగరాజు, మార్కొండయ్యతో పాటు 25 టీడీపీ కుటుంబాలు ఉన్నాయి. వీరికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రాధయ్య, ఎంపీటీసీ రాజేంద్ర, కీర్తి శేఖర్, వెంకటేష్, మోహన్, రమేష్, కుమార్‌స్వామి పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీలో చేరిన పేరూరు యువత

చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేరూరు యువత తెలిపారు. తిరుపతి రూరల్ మండలం, పేరూరు పంచాయతీకి చెందిన యువత చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. టీడీపీ వద్దు వైఎస్‌ఆర్ సీపీ ముద్దు అంటూ పిలుపునిచ్చారు. శనివారం తుమ్మలగుంట నివాసం వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నేతలు వినోద్, సుధీర్, హరి, గురునాథ్, అమర్, మణి, బాలాజీ, కరీమ్, అనిల్, చిరంజీవి, మునీంద్ర వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎనలేని సేవ చేశారన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించారని కొనియాడారు. ఆయన కుమారుడు మోహిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతినబూనారు.

కేసీపేట సర్పంచ్‌కు పరామర్శ


కేసీపేట సర్పంచ్ పిపాసిని పరామర్శిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: కేసీ పేట సర్పంచ్ పినాకపాణి(పిపాసి)ని తుడా చైర్మన్, వైఎస్‌ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి పిపాసికి కాలు విరిగింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన పిపాసిని పరామర్శించేందుకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కేసీపేటకు చేరుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మేమంతా ఉన్నామంటూ ధైర్యం చెప్పారు. వైఎస్‌ఆర్ సీపీ పంచాయతీ అధ్యక్షుడు నరేంద్రరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చాం... ఇంకా అభివృద్ధి చేస్తాం..


మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమంలో పాల్గొన్న ధ్యానేష్‌రెడ్డి

పాకాల: ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ దాదాపుగా నెరవేర్చాం.. ఇంకా అభివృద్ధి చేస్తాం ఆదరించాలని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వంటపల్లి పంచాయతీలోని... గ్రామాల్లో మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని, కరోనా వంటి కష్ట కాలంలో ఇంటిని, తల్లిదండ్రులను, భార్యాబిడ్డలను వదిలి ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం యోధుడిలా పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తన సంపాదనలో 70 శాతం ప్రజలకే ఖర్చు చేసే గొప్ప నాయకుడు మన ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. అలాగే తుడా చైర్మన్‌గా కోట్ల రూపాయలతో నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన వ్యక్తి మోహిత్‌రెడ్డి అని గుర్తు చేశారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజా సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని మోహిత్‌రెడ్డికి కల్పించాలని, మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు


గిఫ్ట్‌బాక్స్ నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తున్న డీఎం కళ, ఏడీఎం నిర్మల

తిరుపతి అర్బన్: తిరుపతి–పాపానాయుడుపేట పల్లె వెలుగు సర్వీసుల్లో ప్రయాణం చేస్తున్న ఆర్టీసీ ప్రయాణికులను ప్రోత్సహించే నేపథ్యంలో మంగళం డిపోకు చెందిన అధికారులు ప్రయాణికులకు బహుమతులు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళం డిపోకు చెందిన పల్లె వెలుగు సర్వీసుల్లో తిరుపతి నుంచి పాపానాయుడుపేటకు ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు ప్రయాణం తర్వాత ఆర్టీసీ ఏర్పాటు చేసి ప్రత్యేక బాక్సుల్లో టిక్కెట్ వేయాల్సి ఉంటుంది. ఆ టిక్కెట్లు వెనుక ప్రయాణికుడి పేరు, ఫోన్ నెంబర్ ఉండాలి. ఈ క్రమంలో నెలకు ఒక్కసారి గిఫ్ట్‌బాక్స్ నుంచి మూడు టిక్కెట్లు తీస్తారు. ఆ ముగ్గురికి బహుమతులు అందిస్తారు. శనివారం గిఫ్ట్‌బాక్స్ నుంచి మూడు టిక్కెట్లు డ్రా ద్వారా తీశారు. ఎం. సుధాకరణ్, ఎస్. ఉమాపతి, ఎం.జ్యోతి అనే ముగ్గురిని బహుమతులకు ఎంపిక చేసినట్లు డీఎం డి.కళ, అసిస్టెంట్ డీఎం నిర్మల శనివారం తెలియజేశారు.

వేడుకగా బుగ్గోత్సవం ప్రారంభం


బుగ్గోత్సవంలో స్నపన తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో మూడు రోజులపాటు తలపెట్టిన బుగ్గోత్సవం శనివారం అత్యంత వేడుకగా ప్రారంభమైంది. ఈ సందర్భండా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి దర్శనం కల్పించారు. అనంతరం శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలోని బుగ్గ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజ స్వామిని వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఊంజల్‌సేవ చేపట్టారు. అనంతరం బుగ్గ వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 6 గంటలకు శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించారు. ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుజయ పాల్గొన్నారు.

28 నుంచి సమ్మర్ క్యాంప్


సమ్మర్ క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: వేసవి సెలవుల సందర్భంగా ఈ నెల 28 నుంచి వేమన విజ్ఞాన కేంద్రంలో పిల్లలకు ఆట పాట, మాటతో చేపట్టే సమ్మర్ క్యాంపును పిల్లలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సమ్మర్ క్యాంప్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 28 నుంచి జూన్ 2వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 8.30 నుంచి 12 గంటల వరకు క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన శిక్షకులతో పిల్లలకు చక్కటి శిక్షణ ఉంటుందన్నారు. ఈ సమ్మర్‌క్యాంపులో 3వ తరగతి నుంచి ఆపై చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు రిజిస్ట్రేషన్ కోసం 94412 87530, 73828 81567 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. టెంకాలయ దామోదరం, రాఘవశర్మ, నడ్డి నారాయణ, గురునాథం, రెడ్డెప్ప, మునిలక్ష్మి, బాలాజీ చౌదరి, మోహనరావు, మోహన్‌నాయుడు, ప్రసూన పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై శ్రీకోదండరామస్వామి


హనుమంతునిపై ఊరేగుతున్న రాములవారు

చంద్రగిరి: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వేడుకగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను చేపట్టి సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 10.30 గంటలకు ఆలయ ఆవరణలో స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు పాంచరాత్ర ఆగమోక్తంగా అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. తదుపరి సాయంత్రం స్వామివారు ఆయుధాలను ధరించి తనకు అత్యంత ప్రీతిపాత్రమైన హనుమంత వాహనంపైమ ఆసీనులై పట్టణంలో ఊరేగారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్యశర్మ, ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువుపేట సమీపంలోని చాయాపురంలో వెలసిన శ్రీశనీశ్వర ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశనీశ్వరస్వామికి తైలాభిషేకం, సుగంధ ద్రవ్యాలు, పంచామృతంతో అభిషేకాలు, శని దోష నివారణ పూజలు, నవగ్రహ దోష నివారణ పూజలు చేశారు.
భక్తులు గోమాతను భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్యశర్మ తీర్థప్రసాదాలు అందజేశారు.

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న అభయం


బంగారు తిరుచ్చిపై ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధుల లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, జమేదారు జలంధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రేపాకుల సుబ్బమ్మతోట ఉత్సవం


రేపాకుల సుబ్బమ్మ తోటలో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామాలయంలో కొలువైన శ్రీసీతారాములు, లక్ష్మణస్వామి వారికి శనివారం రేపాకుల సుబ్బమ్మ తోట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీకోదండరామస్వామికి రేపాకుల సుబ్బమ్మ అపర భక్తురాలు. ఈమె వందేళ్ల క్రితం స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించేవారు. 1910 నుంచి శ్రీకోదండరాముని బ్రహ్మోత్సవాల్లో కల్పవృక్షవాహనం, సర్వభూపాల వాహన సేవలను ఆమె తన సొంత ఖర్చులతో నిర్వహించే వారు. తన తదనంతరం కూడా ఈ సేవలు కొనసాగాలనే తలంపుతో 1933లో కొంత స్థలాన్ని శ్రీకోదండరామాలయానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిలోనే ప్రస్తుతం ఎస్వీ బాలమందిరం, ఆర్ఎస్ గార్డెన్స్ ఉన్నాయి. కోదండరాముని భక్తురాలైన రేపాకుల సుబ్బమ్మ కోరిక మేరకు టీటీడీ ప్రతి ఏటా ఈ ఉత్సవం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 8.45 నుంచి 9.30 గంటల వరకు శ్రీకోదండరామాలయం నుంచి శ్రీసీతారాముల సమేత లక్ష్మణ స్వామివారి ఉత్సవమూర్తులను పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డులోని రేపాకుల సుబ్బమ్మ తోట(ఆర్ఎస్ గార్డెన్స్)కు ఊరేగింపుగా తీసుకొచ్చారు. 10 నుంచి 11 గంటల వరకు అక్కడ స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం, ఆస్థానం, నివేదన చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు రాత్రి 7 గంటలకు శ్రీకోదండరామాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, చలపతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రేరణ ఉత్సవ్‌కు జిల్లా విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్: గుజరాత్ రాష్ట్రం వాద్ నగర్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు రాష్ట్ర పరిశీలకులు అపర్ణ తెలిపారు. తిరుపతిలోని కేంద్రీయ విద్యాలయ-1లో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవ్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ దశల్లో విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించామని, ఇందులో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి యువకిరణ్ నాయక్, కేంద్రీయ విద్యాలయం-1 విద్యార్థిని అక్షయ జాతీయ స్థాయి ప్రేరణ ఉత్సవ కార్యక్రమానికి ఎంపికైనట్లు తెలిపారు. వీరిని డీఈఓ డాక్టర్ వి.శేఖర్ అభినందించారు. తిరుపతి డీవైఈఓ బాలాజీ, అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ శివశంకరయ్య, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వి.మధు, జిల్లా సైన్స్ ఆఫీసర్ భానుప్రకాష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.